జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి
సోమవారం 25-8-2025


# లాభమెంత.. వాటా ఎంత?

- 35శాతం డిమాండ్ చేస్తున్న కార్మిక సంఘాలు
- సింగరేణిలో పేరుకుపోయిన వేల కోట్ల బకాయిలు...
- పెరిగిన ప్రణాళికల వ్యయం, ప్రాజెక్టులు
- దసరాకు చెల్లించే ఆనవాయితీ...

గోదావరిఖని, ఆగస్టు 24: సింగరేణి సంస్థ గత ఆర్థిక సంవత్సర లాభాలు, అందులో కార్మికుల వాటా శాతం ప్రకటనకు సమయం ఆసన్నమైంది. కానీ యాజమాన్యం 2024-25 ఆర్థిక సంవత్సర లాభాలను ప్రకటించలేదు. యేటా దసరాకు ముందుగా సింగరేణి కార్మికులకు లాభాల వాటాను యాజమాన్యం అందజేస్తుంది. దీంతో పాటు రూ.25వేల దసరా అడ్వాన్స్‌ను చెల్లిస్తుంది. అక్టోబర్ 2న దసరా పండుగ ఉన్న నేపథ్యంలో సెప్టెంబర్‌లోనే కార్మికులకు లాభాల వాటా ప్రకటన చెల్లింపు జరుగాల్సి ఉంది. ఈ అంశంపై సింగరేణిలో ఇప్పుడు చర్చ జరుగుతోంది. 2023-24 ఆర్థిక సంవత్సరంలో సింగరేణి సంస్థకు రూ.2412కోట్ల లాభాలు వచ్చాయి. ఇందులో 33శాతం లాభాల వాటా చెల్లించారు. రూ.796కోట్లు కార్మికులకు వాటా రూపంలో పంపిణీ జరిగింది. కేవలం 35రోజులు మాత్రమే దసరాకు వ్యవధి ఉన్నప్పటికీ ఇప్పటికీ సింగరేణి యాజమాన్యం 2024-25 ఆర్థిక సంవత్సర లాభాలనే ప్రకటించలేదు. అయితే సింగరేణిలోని కార్మిక సంఘాలు మాత్రం గడిచిన ఆర్థిక సంవత్సరం లాభాల నుంచి కార్మికులకు 35శాతం వాటా చెల్లించాలని డిమాండ్ చేస్తున్నాయి. గుర్తింపు సంఘం ఏఐటీయూసీ, ప్రాతినిధ్య సంఘం ఐఎన్‌టీయూసీ కూడా 35శాతం వాటాను కోరుతున్నాయి. ప్రభుత్వం నిర్ణయం మేరకు సింగరేణి యాజమాన్యం ఈ వాటాను నిర్ధారించి పంపిణీ చేస్తుంది. 2024-25ఆర్థిక సంవత్సరం కూడా సింగరేణి సంస్థకు సుమారు రూ.3వేల కోట్ల లాభాలు వచ్చే అవకాశం ఉన్నట్టు సింగరేణి ఫైనాన్స్ వర్గాలు అనధికారికంగా చెబుతున్నాయి.



# నేనున్నా మీకోసం..

- సమస్యల పరిష్కారానికి వెలిచాలరాజేందర్ రావు సరికొత్త కార్యక్రమం..
- మార్నింగ్ వాక్ పేరిట ప్రజల ముందుకు..
- ప్రజా సమస్యల పరిష్కారమే ప్రధాన లక్ష్యం..
- నగునూరు దుర్గామాత ఆలయానికి వెళ్లే రోడ్డు సమస్య పరిష్కారంపై ప్రధాన దృష్టి...
- రెండు మార్గాల్లో రోడ్డు కనెక్టివిటీకి కృషి చేస్తా..
- సత్వరమే ఈ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటా..
- కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు..
- తీగలగుట్టపల్లి లో మార్నింగ్ వాక్.. నగునూరు శివారులో రోడ్డు సమస్య పరిష్కారంపై ప్రత్యేక శ్రద్ధ..
- ఆరెపల్లి నుంచి రాణిపూర్ వరకు రోడ్డు సమస్య పరిష్కారానికి చర్యలు.. ఇబ్బందులు తీరుస్తానని స్థానిక రైతులు, ప్రజలకు రాజేందర్ రావు హామీ

**కరీంనగర్ బ్యూరో, ఆగస్టు 24, (ప్రజాజ్యోతి)**
ప్రజా సమస్యల పరిష్కారానికి నేనున్నా మీకోసం అనే సరికొత్త కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు శ్రీకారం చుట్టారు. మార్నింగ్ వాక్ పేరిట.. నేనున్నా మీకోసం...అనే కార్యక్రమాన్ని ప్రారంభించి సరికొత్త అధ్యయనానికి నడుం బిగించారు. ఇందులో ప్రధానంగా ప్రజా సమస్యలను పరిష్కరించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశం. ప్రజా సమస్యలను తెలుసుకోవడం...

మిగతా 4లో...



# ఆయిల్ పామ్ సాగుతో ఆర్థిక లాభాలు ఎన్నో

- ప్రభుత్వం నుంచి సబ్సిడీలు సద్వినియోగం చేసుకోవాలి
- మొక్కల సక్రమ నిర్వహణతో 35 ఏండ్లపాటు ఆదాయం
- మార్కెటింగ్, కోతుల, కూలీల ఇబ్బందులు లేవు
- ఆయిల్ ఫామ్ పంట సాగుకు ఆసక్తి చూపుతున్న జిల్లా రైతులు



**రాజన్న సిరిసిల్ల, ఆగస్టు 24: (ప్రజా జ్యోతి )**
మార్కెటింగ్, కోతులు, కూలీల ఇబ్బందులు లేని ఆయిల్ పామ్ పంట సాగు విస్తీర్ణం జిల్లాలో క్రమంగా పెరుగుతున్నది. పంట సాగు చేసే రైతులకు ప్రభుత్వం సబ్సిడీలు, మద్దతు అందిస్తూ భరోసా ఇస్తున్నది.

మిగతా 2లో...

# రాజన్న ఆలయ అభివృద్ధికి రోడ్డు విస్తరణతో శ్రీకారం

**ఆలయ నిర్మాణంపై సిఎం ప్రత్యేక శ్రద్ధ**

**ఆలయ నిర్మాణానికి రూ. 150 కోట్లు మంజూరు**

**మూలవాగు నుంచి ఆలయ వరకు ఉన్న రోడ్డు నిర్మాణ పనులకు రూ. 6 కోట్ల 45 లక్షలతో శంకుస్థాపన**

**ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

**హాజరైన కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ మహేష్ బి గితే, గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మెన్ నాగుల సత్యనారాయణ గౌడ్**



**రాజన్న సిరిసిల్ల, ఆగస్టు – 24( ప్రజా జ్యోతి )**
వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ విస్తరణ ప్రధాన రహదారి నిర్మాణంతో శ్రీకారం చుట్టామని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. రూ. 6 కోట్ల 50 లక్షలతో 80 ఫీట్ల రోడ్డు విస్తరణ పనుల శంకుస్థాపన కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించగా, ముఖ్య అతిథులుగా ప్రభుత్వ విప్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ మహేష్ బి గితే, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్ హాజరయ్యారుఈ సందర్భంగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడారు. వేములవాడ పట్టణ వాసులు, రాష్ట్రంతోపాటు ఇతర రాష్ట్రాల భక్తులు, ప్రజలు 54 ఏండ్లుగా ఎదురు చూస్తున్న వేములవాడ మూలవాగు నుంచి శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయం దాకా రోడ్డు విస్తరణ పనులకు శ్రీకారం చుట్టామని తెలిపారు. 80 ఫీట్ల వెడల్పుతో రోడ్డు నిర్మిస్తామని ఇచ్చిన హామీ నేడు అమలులోకి తీసుకు వచ్చామని వెల్లడించారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా కోడేని కట్టేసే ఆనవాయితీ రాజన్న ఆలయంలో ఉందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో ఇందిరమ్మ ప్రభుత్వం ఏర్పడగానే వేములవాడ రాజన్న ఆలయ అభివృద్ధి కోసం ప్రత్యేక ప్రణాళికలు ఏర్పాటు చేసిందని గుర్తు చేశారు.
ప్రభుత్వం ఏర్పడిన మొదటి మాసంలోనే వీటీడీఏ సమావేశం ఏర్పాటు చేసి మళ్లీ పోయిన రూ. 20 కోట్ల నిధులను తిరిగి తెప్పించి బద్దిపోచమ్మ దగ్గర అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించామని గుర్తు చేశారు.

**ఏది ఎప్పుడు చేయాలో మాకు తెలుసు.**
రోడ్డు వెడల్పు సమయంలో కొందరు నాయకులు వచ్చి అటు ఇటు నడిచి పనులు ఎప్పుడు ప్రారంభం చేస్తారో చెప్పాలని ప్రకటనలు చేశారని, ఏది ఎప్పుడు చేయాలో తమకు తెలుసని స్పష్టం చేశారు. ఒక ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్తున్నామని వివరించారు. భూ నిర్వాసితుల కోసం రూ.47 కోట్లతో ప్రతిపాదనలు సిద్ధం చేసి రాష్ట్ర ప్రభుత్వానికి పంపించి జిల్లా కలెక్టర్ ఖాతాలో జమ చేసి పనులు ప్రారంభం చేశామని తెలిపారు. రోడ్డు వెడల్పులో భూములు కోల్పోయిన నిర్వాసితుల త్యాగం వెలకట్టలేనిదని పేర్కొన్నారు. వారిని ఎల్లవేళలా గుర్తు చేసుకుంటాం వారికి 2013 భూసేకరణ చట్టం ద్వారా నష్టపరిహారం చెల్లించడం జరిగిందని తెలిపారు.

**2014 ముందు రాజన్న ఆలయం ఎలా ఉందో**
2014 ముందు రాజన్న ఆలయం ఎలా ఉందో ప్రస్తుతం కూడా అలానే ఉందని, తాము ఎప్పుడూ కూడా రాజన్న ఆలయానికి నిధులు కేటాయిస్తామని చెప్పలేదని గుర్తు చేశారు.

**రెండు కండ్లుగా అభివృద్ధి**
వేములవాడ పట్టణం ,రాజన్న ఆలయం రెండు కండ్లుగా అభివృద్ధి చేస్తామని, వేములవాడ పట్టణాన్ని టెంపుల్ సిటీగా అభివృద్ధి చేస్తామని విప్ ప్రకటించారు. వేములవాడ రాజన్న ఆలయాన్ని అభివృద్ధి పథంలో తీసుకోవడానికి ప్రజాప్రభుత్వం రూ. 150 కోట్లు బడ్జెట్లో కేటాయించడం జరిగిందని తెలిపారు. రాజన్న ఆలయ అభివృద్ధి నా ఒక్కడి ఎజెండా కాదని, ఇది సమస్త రాజన్న భక్తుల ఎజెండా అని వివరించారు. గత సంవత్సరం నవంబర్ 20వ తేదీన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వంలోని 8 మంది మంత్రుల చేతుల మీదుగా వేములవాడలో సుమారు రూ. 1000 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసుకోవడం జరిగిందని విప్ గుర్తు చేశారు.

**అధునాతన పద్ధతుల్లో**
శృంగేరి పీఠాధిపతులు, వేములవాడ పట్టణ ప్రజలు, వాస్తు పండితులు, ప్రముఖుల ఆలోచనలు సలహాలు సూచనలు తీసుకున్నామని వివరించారు. రోడ్డుకు ఇరువైపులా డ్రైనేజీ నిర్మాణంతోపాటు అధునాతన పద్ధతుల్లో లైటింగ్ సిస్టం కూడా ఏర్పాటు చేస్తామని, జిల్లా యంత్రాంగం, కలెక్టర్ సందీప్ కుమార్ నేతృత్వంలో అధికార యంత్రం పనులను చురుగ్గా పర్యవేక్షిస్తున్నారని పేర్కొన్నారు. నేడు ప్రారంభం చేసిన పనులే ఈ ప్రభుత్వం అభివృద్ధి చేస్తుందని చెప్పడానికి నిదర్శనమని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాజన్న ఆలయ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టితో ఉన్నారని తెలిపారు. త్వరలోనే 76 కోట్లతో రాజన్న ఆలయ మొదటి దశ అభివృద్ధి పనులు ప్రారంభించనున్నామని,ఇప్పటికే అగ్రిమెంట్లు పూర్తయి నమూనాలు త్వరలోనే రానున్నాయని వెల్లడించారు. రూ.35 కోట్లతో అన్నదాన సత్రం నిర్మాణనికి టెండర్ పూర్తయింది త్వరలోనే పనులు ప్రారంభిస్తామని తెలిపారు.ప్రజా ప్రభుత్వంలో రాజన్న ఆలయాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో తీసుకెళ్తు రాజన్న దర్శనానికి వచ్చే భక్తులకు శీఘ్రదర్శనం కలిగేలా ఏర్పాటు చేస్తామని,నేటి కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొన్న వేములవాడ పట్టణ ప్రజలకు రాజన్న భక్తులకు ధన్యవాదాలు తెలియజేశారు కార్యక్రమంలో శ్రీ రాజరాజేశ్వర ఆలయ ఈవో రాధా భాయి, మార్కెట్ కమిటీ చైర్మన్లు రొండి రాజు, చెలకల తిరుపతి, వేములవాడ మున్సిపల్ కమిషనర్ అన్వేష్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కనికరపు రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## జనహిత పాదయాత్ర ఏర్పాట్లను పరిశీలించిన రామగుండం ఎమ్మెల్యే

**గోదావరిఖని , ఆగస్టు 24 (ప్రజా జ్యోతి)**
రామగుండం ఎమ్మెల్యే,కాంగ్రెస్ పార్టీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు ఎం.ఎస్.రాజ్ ఠాకూర్ చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంతో కలిసి జనహిత పాదయాత్ర ఏర్పాట్లను పరిశీలించారు.ఆదివారం ఉప్పరమల్యాల నుంచి కొడిమ్యాల వరకు,అక్కడినుంచి మధుర నగర్ క్రాస్ రోడ్ వరకు పాదయాత్ర రూట్‌ను స్వయంగా సందర్శించారు .స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి అన్ని ఏర్పాట్లను సమీక్షించారు.జనహిత పాదయాత్రలో ప్రజలు భారీగా పాల్గొని తమ ఆశయాలను,అభిప్రాయాలను వ్యక్తపరచాలని రాజ్ ఠాకూర్ పిలుపునిచ్చారు.ప్రజల సమస్యలు పరిష్కరించడమే ఈ పాదయాత్ర ముఖ్య ఉద్దేశమన్నారు.



## నిరుపేద కుటుంబానికి ఆర్థిక సాయం




**చొప్పదండి, ఆగస్టు 23(ప్రజా జ్యోతి):**
చొప్పదండి మండలం రాగంపేట లో నిరుపేద కుటుంబానికి చెందిన కల్లేపల్లి పోచయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు.కాగా గ్రామానికి చెందిన పేరం కిషన్ ఆదివారం మృతుడి కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సాయం అందించారు. మాజీ సర్పంచ్ మామిడి లతారాజేశం, సింగిల్ విండో డైరెక్టర్ గజ్జల శంకర్, దీకొండ అంజయ్య, పోచమల్లయ్య, వెంకటయ్య, బండ అంజయ్య, దీకొండ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే రవిశంకర్ అరెస్ట్



**చొప్పదండి, ఆగస్టు 23 (ప్రజాజ్యోతి):**
చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ ను ఆదివారం పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు. నియోజకవర్గం లో మీనాక్షి నటరాజన్ జనహిత పాదయాత్ర సందర్భంగా పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. ప్రజల్లోకి రావడానికి అరెస్టులు చేస్తే తప్ప రాలేని పరిస్థితిలో కాంగ్రెస్ నాయకులు ఉన్నారని రవిశంకర్ అన్నారు. ప్రజా పాలన అంటూ ప్రజలను గృహ నిర్బంధంలో ఉంచడం అర్థం లేనిదని విమర్శించారు. చొప్పదండిలో కూడా స్థానిక బి ఆర్ఎస్ నాయకులను అరెస్టు చేశారు. ఆరు గ్యారెంటీల అమలులో విఫలమయ్యారని ఎన్ని అక్రమ అరెస్టులు చేసిన ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తామని అన్నారు.

## లింగాపూర్ లో ఉచిత మెడికల్ క్యాంప్ నేడు

**గోదావరిఖని , ఆగస్టు 24(ప్రజా జ్యోతి)**



లింగాపూర్ గ్రామం గవర్నమెంట్ స్కూల్ లో సోమవారం సింగరేణి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు సింగరేణి ఆర్జీవన్ జిఎం లలిత్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.ఉదయం. గం.9 నుండి ప్రారంభమయ్యే ఈ వైద్య శిబిరంలో జ్వరం,బీపీ,షుగర్ లతదితర జనరల్ పరీక్షలు చేసి తగిన మందులు అందజేయనున్నట్లు గ్రామస్తులు అధిక సంఖ్యలో హాజరై ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## తరలిపోనున్న సెంటినరీ కాలనీలోని యూనియన్ బ్యాంకు




**రామగిరి, ఆగస్టు 24 (ప్రజాజ్యోతి) :** కార్మికులు, గ్రామస్తులకు సౌకర్యంగా 30 ఏళ్లుగా సెంటినరీ కాలనీ సీ-2 క్వార్టర్లలో కొనసాగుతున్న రత్నాపూర్ శాఖ యూనియన్ బ్యాంకును తరలించేందుకు అధికారులు సిద్ధమవ్వడం వినియోగదారుల్లో తీవ్ర ఆగ్రహానికి కారణమైంది. బ్యాంకును ఒక ప్రైవేట్ ఇంటికి మార్చే ఒప్పందం జరిగినట్టు సమాచారం. మొదటగా ఈ శాఖ 40 ఏళ్ల క్రితం రత్నాపూర్ గ్రామంలో ఆంధ్రా బ్యాంక్ పేరుతో స్థాపించబడింది. కానీ ఆ సమయంలో నక్సలైట్ల దాడిలో ధ్వంసమవడంతో సీ-2 క్వార్టర్‌కి తరలించారు. ప్రస్తుతం ఆ భవనానికి మరమ్మత్తులు లేవన్న కారణంతో మరో ప్రదేశానికి మార్చాలని అధికారులు నిర్ణయించారు. అయితే ఇదే సెంటినరీ కాలనీలో ఎస్‌బీఐ ఎన్.సి క్వార్టర్లలో కొనసాగుతుండగా, అక్కడ మరమ్మత్తులు జరుగుతున్నా యూనియన్ బ్యాంకును మాత్రమే తరలించడమేంటి? అన్న ప్రశ్న వినియోగదారులు లేవనెత్తుతున్నారు. మరోవైపు, బేగంపేట గ్రామంలో ఉండవలసిన బ్యాంకు రత్నాపూర్ పరిధిలో కొనసాగుతుండగా, ఇప్పుడు రత్నాపూర్ శాఖను బేగంపేట బ్యాంకు సమీపంలో ఏర్పాటు చేయడం పట్ల స్థానికులు తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రెండు యూనియన్ బ్యాంక్ శాఖలను కిలోమీటర్ దూరంలోపే ఏర్పాటు చేయడం వెనుక అధికారుల అతి ఉత్సాహమే కారణమని ఆరోపణలు వినిపిస్తున్నాయి. వినియోగదారులకు అసౌకర్యం కలిగించే ఈ చర్యపై వెంటనే విచారణ జరిపి, సెంటినరీ కాలనీలోనే బ్యాంకు కొనసాగేలా చూడాలని స్థానికులు ఉన్నతాధికారులను కోరుతున్నారు.

## ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన వ్యక్తిని కాపాడిన లేక్ పోలీసులు



**కరీంనగర్ క్రైం, ఆగస్టు 24 ,ప్రజాజ్యోతి:** కరీంనగర్ లోయర్ మానేరు డ్యామ్ వద్ద ఆత్మహత్యకు ప్రయత్నించిన ఒక వ్యక్తిని శనివారం అర్ధరాత్రి కరీంనగర్ లేక్ పోలీసులు కాపాడారు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం సిద్దిపేట జిల్లా కోహెడ మండలం ఎన్.టి.ఆర్. కాలనీకి చెందిన వేల్పుల సంపత్ (39) ప్రస్తుతం కట్టరాంపూర్ లో నివాసం ఉంటున్నాడు. ఇతను సెంట్రింగ్ కార్మికుడిగా పనిచేస్తున్నాడు. కుటుంబ సమస్యల కారణంగా తీవ్ర మనస్తాపానికి గురై ఆత్మహత్య చేసుకోవడానికి డ్యామ్ వద్దకు వచ్చాడు. ఈ విషయాన్ని గమనించిన లేక్ ఔట్ పోస్ట్ లో విధులు నిర్వహిస్తున్న హెూంగార్డు శ్రీనివాస్ వెంటనే అప్రమత్తమై అతన్ని ఆత్మహత్య ప్రయత్నం నుంచి విరమింపజేసి, సురక్షితంగా బయటకు తీసుకువచ్చారు. అనంతరం సంపత్ ని లేక్ పోలీస్ ఔట్ పోస్ట్ కు తీసుకువచ్చి, అతనికి ధైర్యం చెప్పి, కౌన్సిలింగ్ ఇచ్చి కుటుంబ సభ్యులకు అప్పగించారు. సమయానికి స్పందించి ప్రాణాలు కాపాడిన హెూంగార్డు శ్రీనివాస్ ధైర్యసాహసాలను పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం ఐపీఎస్ అభినందించారు.

# ఆయిల్ పామ్ సాగుతో ఆర్థిక లాభాలు ఎన్నో

**ప్రభుత్వం నుంచి సబ్సిడీలు సద్వినియోగం చేసుకోవాలి**

**మొక్కల సక్రమ నిర్వహణతో 35 ఏండ్లపాటు ఆదాయం**

**మార్కెటింగ్, కోతుల, కూలీల ఇబ్బందులు లేవు**

**ఆయిల్ ఫామ్ పంట సాగుకు ఆసక్తి చూపుతున్న జిల్లా రైతులు**

**రాజన్న సిరిసిల్ల, ఆగస్టు 24: (ప్రజా జ్యోతి )** మార్కెటింగ్, కోతులు, కూలీల ఇబ్బందులు లేని ఆయిల్ పామ్ పంట సాగు విస్తీర్ణం జిల్లాలో క్రమంగా పెరుగుతున్నది. పంట సాగు చేసే రైతులకు ప్రభుత్వం సబ్సిడీలు, మద్దతు అందిస్తూ భరోసా ఇస్తున్నది. అంతర పంటల సాగుతో రైతులకు అదనపు ఆదాయం సమకూరుతున్నది. జిల్లాలోని పలు మండలాల్లో పంట చేతికి రావడంతో రైతుల్లో మరింత ఆత్మవిశ్వాసం పెరుగుతున్నది. దేశంపై దిగుమతుల భారం తగ్గి.. నూనె గింజల సాగులో స్వయం సమృద్ధి సాకారమవుతున్నది. ప్రపంచంలో అత్యధిక దిగుబడిని ఇచ్చే నూనె గింజల పంటలో ఆయిల్ పామ్ పంట ఒకటి. మన దేశంలో వంటలో ఉపయోగించే నూనెలో పామ్ ఆయిల్ వినియోగం ఎక్కువగా ఉంటుంది. ఇంతగా డిమాండ్ ఉన్నా మన దేశంలో పామ్ ఆయిల్ సాగు బాగా తక్కువ ఉంది. దీంతో మలేషియా, ఇండోనేషియా నుంచి దిగుమతి చేసుకుంటున్నాము. దేశం ముడి చమురు (పెట్రోల్, డీజిల్) తర్వాత ఎక్కువగా పామ్ ఆయిల్ (ఆయిల్ పామ్ చెట్ల నుంచి వచ్చిన గెలలతో తీసిన ఆయిల్)ని దిగుమతి చేసుకుంటుంది. వంట నూనెలో దీని వాటా ఎక్కువగానే ఉంటుంది. గత 100 ఏండ్ల నుంచి దేశం వంట నూనె డిమాండ్ లో దిగుమతి భారీగానే చేసుకుంటూనే ఉంది. 4వ సంవత్సరం నుంచి దిగుబడి. ఆయిల్ పామ్ సాగు మొదలు పెట్టిన 4వ సంవత్సరం నుంచి దిగుబడి వస్తుంది. 4-6వ సంవత్సరం వరకు 5 నుంచి 7 టన్నులు దిగుబడి వస్తుంది. 7వ సంవత్సరం నుంచి 10-15 టన్నులు దిగుబడి వస్తుంది. ప్రీ-యునిక్ కంపెనీ వారు పంట గెలలు కొనుగోలు చేస్తారు.

**బంగారు పంట మీద ఎక్కువగా శ్రద్ధ..**

ఇంత డిమాండ్ ఉన్న పంట కాబట్టే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ బంగారు పంట మీద ఎక్కువగా శ్రద్ధ చూపించి రైతులకు తోడ్పాటుగా మొక్కలు, డ్రిప్ మీద సబ్సిడీపై అందిస్తున్నాయి. ఆయిల్ పామ్ పంట సాగు నిర్వహణ చాలా సులువు. చీడ, పీడల, కోతులు, ఇతర అటవీ జంతువుల బెడద ఉండదు. ఉద్యానవన శాఖ అధికారుల సూచనలు, సలహాల మేరకు పంట సాగు చేస్తే అధిక దిగుబడి, ఆదాయం సొంతం చేసుకోవచ్చు. జిల్లాలో పట్టా భూములు ఉన్న రైతులు అర్హులు. ఒక ఎకరం నుంచి ఎన్ని ఎకరాల్లో అయినా సాగు చేసే వారికి సబ్సిడీ అందుతుంది. ఎస్సీ, ఎస్టీ రైతులకు డ్రిప్ పరికరాలకు 100 శాతం సబ్సిడీ, చిన్న, సన్నకారు రైతులకు 90 శాతం సబ్సిడీ, ఓసీలకు చెందిన రైతులకు 80 శాతం సబ్సిడీ అందజేయనున్నారు. ఎకరం విస్తీర్ణంలో 50 మొక్కలు నాటుతారు. ఒక్కో మొక్క విలువ మార్కెట్లో రూ.200 ఉండగా, రైతులందరికీ 90 శాతం సబ్సిడీ వర్తింపజేస్తూ కేవలం రూ.20కే అందజేస్తారు. మొక్కలు, డ్రిప్, ఇతర సహాయం అన్ని కలిపి ఒక ఎకరానికి ప్రభుత్వం రూ. 52 వేల వరకు సబ్సిడీ నాలుగు ఏండ్లపాటు అందజేస్తుంది. అంతర పంటలతో అదనపు ఆదాయం. ఆయిల్ పామ్ పంట దిగుబడి మూడో ఏడాది గడిచిన తరువాత మొదలు అవుతుంది. రైతులకు ఆయిల్ పామ్ లో అంతర్ పంటల ద్వారా మొదటి మూడు సంవత్సరాలు ఆదాయం లభిస్తుంది. వరి, చెరుకు మినహా అన్ని కూరగాయలు, ఇతర మొక్కలు సాగు చేసుకోవచ్చు.

**లక్ష్యం దిశగా అడుగులు**

జిల్లాలో 2025-26 ఆర్థిక సంవత్సరానికి 2 వేల ఎకరాలలో ఆయిల్ పామ్ పంట సాగు విస్తీర్ణం లక్ష్యం కాగా ఇప్పటివరకు 1160 ఎకరాల గల 331 రైతులు ఆయిల్ పామ్ సాగుకు ఆసక్తి చూపించారు. 120 ఎకరాలలో ప్లాంటేషన్ పూర్తి చేయడం జరిగింది. మిగితా రైతులు ఆసక్తి చూపుతున్నారు. జిల్లాలో మొత్తం ఇప్పటిదాకా 2300 ఎకరాలకు పైగా సాగులో ఉంది. టన్ను రూ.18 వేలకు పైగా ధర 2022 సంవత్సరంలో బోయినపల్లి, ఇల్లంతకుంట, ముస్తాబాద్, వీర్నపల్లి, తంగళ్లపల్లి మండలాల్లో 292 మంది రైతులు 978 ఎకరాలలో ఆయిల్ పామ్ వేయగా, ఈ ఏడాది 450 టన్నుల వరకు దిగుబడి రానున్నదని అంచనా. ఇప్పటిదాకా 16 టన్నుల వరకు పంటను కోసి, పరిశ్రమకు తరలించారు. ఒక్కో టన్నుకు 18,052 రూపాయలకు పైగా ధర లభించింది. కంపెనీ వారే వచ్చి ఆయిల్ పామ్ ఉత్పత్తులు సేకరిస్తారు. వారం రోజుల్లో రైతుల బ్యాంక్ ఖాతాల్లో డబ్బులు జమ అవుతాయి. ఖచ్చితమైన మార్కెటింగ్ ఉన్న పంట, దళారీలు ఉండరు. రైతులు ఆయిల్‌పామ్ పంట సాగు పై దృష్టి సారించి ఆర్థికంగా అభివృద్ధి పొందాలి. ఆసక్తి ఉన్న రైతులు తమ సమీపంలోని ఉద్యానవన శాఖ అధికారులు వీ గోవర్ధన్ , ఉద్యాన అధికారి ( సిరిసిల్ల డివిజన్) -89777 14049, సీ హెచ్ లోకేష్, ఉద్యాన అధికారి (వేములవాడ డివిజన్) 89777 14048, వ్యవసాయ విస్తీర్ణ అధికారి లేదా ఆయిల్ పామ్ కంపెనీ సిబ్బందిని సంప్రదించాలి.

**నాలుగు ఎకరాల్లో వేసిన.**

**లెంకల చంద్రశేఖర్ రెడ్డి, మర్లపేట, బోయినపల్లి మండలం**



ఆయిల్ పామ్ సాగు గురించి అధికారులు చెబితే నాలుగు ఎకరాల్లో వేసిన. సాగులో ఎలాంటి ఇబ్బందులు లేవు. నిర్వహణ చాలా సులువు. చీడ పీడల బాధ లేదు. అధికారుల సూచనల మేరకు సాగు చేసాను. మంచి దిగుబడి తో రూ.50 వేల వరకు ఆదాయం వచ్చింది..

**చంద.విజయకుమార్, తెర్లుమద్ది, ముస్తాబాద్ మండలం**



నేను ఐదు ఎకరాల్లో పంట సాగు చేసాను. యాజమాన్య పద్దతులు పాటించాను. మూడు కోతల్లో కలిపి మూడువేల కిలోల వరకు వరకు దిగుబడి వచ్చింది. దాదాపు రూ. 50 వేలకు పైగా ఆదాయం సమకూరింది. నాలుగో సంవత్సరం నుంచి ప్రతి నెలా ఆదాయం వస్తుంది.

**ప్రభుత్వ సహాయాన్ని వినియోగించుకోవాలి**

**: సందీప్ కుమార్ ఝా, కలెక్టర్**

ఆయిల్ పామ్ సాగుతో రైతులకు ఎంతో మేలు చేకూరుతుంది. అందరూ వేసే పంటలు కాకుండా దీనిని వేస్తే నాలుగో సంవత్సరం నుంచి 30 ఏండ్లపాటు ఆదాయం వస్తుంది. ప్రభుత్వ సబ్సిడీలు సద్వినియోగం చేసుకొని, యాజమాన్య పద్దతులు పాటించి అధిక దిగుబడి పొందాలి. ఆర్థికంగా లాభం పొందాలి.

## రామగిరి ఖిల్లా లో పర్యటించిన జిల్లా పంచాయితీ అధికారి

**రామగిరి, ఆగస్టు 24 (ప్రజాజ్యోతి) :** రామగిరి ఖిల్లా లో ఆదివారం జిల్లా పంచాయితీ అధికారి వీరబుచ్చయ్య పర్యటించారు. తన చిన్ననాటి స్నేహితులతో బేగంపేట శివారు నుండి గుట్ట పైకి చేరుకొని రత్నాపూర్ శివారు లో దిగారు. కరీంనగర్ ఎస్ఎస్ఆర్ కళాశాలలో డిగ్రీ, పిజి(1994 నుండి 1999 వ బ్యాచ్) చదువుతున్న కాలం నుండి స్నేహితులు గా ఉన్న వారితో గుట్టపై పర్యటించారు. వారి మిత్రులు ఆర్టీసీ మేనేజర్ మహేష్, రిటైర్డ్ హెచ్ఎం పోలు సత్యనారాయణ, అజయ్ కుమార్, మోహన్ రెడ్డి, కొండల్ రెడ్డి, అశోక్ కుమార్, ప్రమోద్ లతో పాటు రత్నాపూర్ పంచాయితీ సెక్రటరీ గంగుల సంతోష్, గైడ్ గా రత్నాపూర్ వాసి కనవేన ముత్యాలు ఉన్నారు.



# ర్యాగింగ్‌కు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు

## పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం హెచ్చరిక



**కరీంనగర్ క్రైం, ఆగస్టు 24 ,ప్రజాజ్యోతి:** విద్యాసంస్థల్లో ర్యాగింగ్‌కు పాల్పడిన విద్యార్థులపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం ఐపీఎస్ హెచ్చరించారు. ర్యాగింగ్‌కు పాల్పడడం తీవ్రమైన నేరమని, ఇది విద్యార్థుల భవిష్యత్తును ప్రమాదంలో పడేస్తుందని ఆయన అన్నారు. సీనియర్ విద్యార్థులు జూనియర్లపై చేసే వేధింపులు అసభ్యకర కార్యకలాపాలు చట్ట ప్రకారం శిక్షార్హమని ఆయన స్పష్టం చేశారు. అటువంటి చర్యలకు పాల్పడిన విద్యార్థులను విద్యాసంస్థల నుండి తొలగించడమే కాకుండా, క్రిమినల్ కేసులు నమోదు చేసి వారి ఉజ్వల భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం పడుతుందని హెచ్చరించారు.

**విద్యాసంస్థల యాజమాన్యానికి సూచనలు**

ర్యాగింగ్ నియంత్రణ కోసం విద్యాసంస్థల యాజమాన్యం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని పోలీస్ కమిషనర్ సూచించారు. ప్రతి కళాశాలలో యాంటీ-ర్యాగింగ్ కమిటీలు, స్క్వాడ్‌లను ఏర్పాటు చేయాలని, కొత్తగా వచ్చిన విద్యార్థులకు ప్రత్యేక పర్యవేక్షణ ఉండాలని తెలిపారు. అంతేకాకుండా, ర్యాగింగ్ వ్యతిరేక అవగాహన కార్యక్రమాలు, సెమినార్లను నిరంతరం నిర్వహించాలని, విద్యార్థుల ఫిర్యాదుల కోసం 24 గంటల హెల్ప్‌లైన్ నెంబర్లను అందుబాటులో ఉంచాలని ఆదేశించారు.

**విద్యార్థులకు విజ్ఞప్తి**

సహ విద్యార్థుల పట్ల ఎటువంటి వేధింపులకు, అసభ్య కార్యకలాపాలకు పాల్పడవద్దని పోలీస్ కమిషనర్ విద్యార్థులకు విజ్ఞప్తి చేశారు. ఎవరైనా ర్యాగింగ్‌కు గురైతే తక్షణమే ప్రిన్సిపాల్, యాజమాన్యం లేదా పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. ర్యాగింగ్ విద్యార్థుల భవిష్యత్తును మాత్రమే కాకుండా సమాజంపైనా ప్రతికూల ప్రభావం చూపుతుందని ఆయన అన్నారు. ర్యాగింగ్ సమాచారం అందించడానికి డయల్ 100 లేదా కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ కంట్రోల్ రూమ్ నెంబర్లు 8712670744, 8712670745కు కాల్ చేయవచ్చని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని కమిషనర్ తెలిపారు. అందరి సహకారంతో ర్యాగింగ్ రహిత సమాజాన్ని నిర్మించవచ్చని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

# నేనున్నా మీకోసం

**సమస్యల పరిష్కారానికి వెలిచాలరాజేందర్ రావు సరికొత్త కార్యక్రమం..**

**నగునూరు శివారులో రోడ్డు సమస్య పరిష్కారంపై ప్రత్యేక శ్రద్ధ..**

**ఆరెపల్లి నుంచి రాణిపూర్‌వరకు రోడ్డు సమస్య పరిష్కారానికి చర్యలు..**

**ఇబ్బందులు తీరుస్తానని స్థానిక రైతులు, ప్రజలకు రాజేందర్ రావు హామీ..**



**కరీంనగర్ బ్యూరో, ఆగస్టు 24, (ప్రజాజ్యోతి)**

ప్రజా సమస్యల పరిష్కారానికి నేనున్నా మీకోసం అనే సరికొత్త కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు శ్రీకారం చుట్టారు. మార్నింగ్ వాక్ పేరిట.. నేనున్నా మీకోసం...అనే కార్యక్రమాన్ని ప్రారంభించి సరికొత్త అధ్యయనానికి నడుం బిగించారు. ఇందులో ప్రధానంగా ప్రజా సమస్యలను పరిష్కరించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశం. ప్రజా సమస్యలను తెలుసుకోవడం. వాటికి పరిష్కారం మార్గాలను అన్వేషించి పరిష్కరించడం ప్రధాన లక్ష్యం నేనున్న మీకోసం అనే నినాదంతో కరీంనగర్ ప్రజల ముందుకొస్తున్నారు రాజేందర్రావు కరీంనగర్లో ప్రజా సమస్యల పరిష్కారానికి రాజేందర్రావు నడుం బిగించారు. ఇందులో భాగంగా నగునూర్ శివారులో అనేక ఏళ్ల నుంచి ఉన్న రోడ్డు సమస్య పరిష్కారంపై ప్రధాన దృష్టి పెట్టారు. రైతులు పంట పొలాలకు వెళ్లాలంటే నానా కష్టాలు పడుతున్నారు. దీంతో ప్రజలు రాకపోకలు సాగించేందుకు తీవ్ర ఇక్కట్లు పడుతున్నారు. స్థానిక రైతులు ప్రజలు పడుతున్న ఇబ్బందులు తెలుసుకున్న రాజేందర్రావు రోడ్డు సమస్య పరిష్కారం పై ప్రత్యేక దృష్టి పెట్టారు. ఈ నేపథ్యంలో ఆదివారం ఉదయం తీగలగుట్టపల్లిలో మార్నింగ్ పేరిట సమస్యల పరిష్కారానికి సరికొత్త కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. నగునూరు శివారులో దుర్గ మాత ఆలయానికి వెళ్లే దారిలో రోడ్డు సమస్య గురించి రైతులు ప్రజలను స్థానికులను పూర్తి వివరాలు అడిగి తెలుసుకున్నారు. రెండు వైపులా రోడ్డు కనెక్టివిటీ లేకపోవడంతో తమంతా ఇబ్బందులు పడుతున్నామని రైతులు ప్రజలు రాజేందర్ రావు దృష్టికి తీసుకెళ్లారు. ఈ రోడ్డు సమస్యపై శనివారమే ఆర్డిఓ తో మాట్లాడానని, ఈ సమస్య పరిష్కారానికి సత్వరమే చర్యలు తీసుకుంటానని రాజేందర్ రావు వారికి హామీ ఇచ్చారు. ఈరోజు కూడా ఆర్డిఓ, అధికారులతో మాట్లాడతానని రాజేందర్రావు తెలిపారు. దీంతో పాటు ఈ విషయాన్ని మంత్రి పొన్నం ప్రభాకర్ దృష్టికి తీసుకెళ్లి వెంటనే పరిష్కరించేలా చొరవ చూపుతానని పేర్కొన్నారు. రెండు వైపులా రోడ్డు కనెక్టివిటీ పై తక్షణమే దృష్టి పెడతానని తెలిపారు. నగునూరు శివారులోని రాణిపూర్ రోడ్డు నుంచి దుర్గ మాత టెంపుల్ కు వెళ్లే దారి సమస్యను పరిష్కరిస్తామని రాజేందర్ రావు పేర్కొన్నారు. దీంతోపాటు మరో రోడ్డు సమస్య కూడా పరిష్కరిస్తానని ఆరెపల్లి గ్రామం నుంచి రానిపూర్ రోడ్డు వరకు దారి సమస్య పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఆ సమస్యకు సంబంధించి స్థానికులతో ప్రత్యేకంగా మాట్లాడి వారిని ఒప్పించేందుకు తాను ముందు ఉంటానని రాజేందర్రావు రైతులకు ప్రజలకు స్పష్టం చేశారు. ఈ రెండు రోడ్ల సమస్య పరిష్కారం కావడం ద్వారా ప్రజలు, రైతులు రాకపోకలు సజావుగా సాగించేందుకు ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందని రాజేందర్రావు పేర్కొన్నారు. రెండు చోట్ల రోడ్డు సమస్య పరిష్కరించడం వల్ల దుర్గ మాత టెంపుల్, రేకుర్తి, తీగలగుట్టపల్లె, ఆరెపల్లి, ఎస్ఆర్ ఆర్ కళాశాల కు వెళ్లేందుకు రవాణా సౌకర్యం మెరుగుపడుతుందని అభిప్రాయపడ్డారు. రైతులు, ప్రజలు ఎలాంటి ఇబ్బందులు లేకుండా త్వరగా ఇంటికి చేరుకునే అవకాశం ఉంటుందన్నారు. అందుకోసమే రెండు చోట్ల రోడ్డు సమస్య పరిష్కారానికి ప్రత్యేక చొరవ చూపుతానని రాజేందర్ రావు స్పష్టం చేశారు. రైతులు ప్రజలు ఈ రోడ్డు సమస్యలపై ఎలాంటి బెంగపెట్టుకోవద్దని తాను ముందుండి ఈ సమస్య పరిష్కారానికి తప్పకుండా చర్యలు తీసుకుంటానని చెప్పారు. కరీంనగర్ లో ఏ సమస్య ఉన్నా తన దృష్టికి తీసుకురావచ్చునీ, ఆ సమస్యల పరిష్కారానికి ముందుంటానని పేర్కొన్నారు. అధికారుల దృష్టికి తీసుకెళ్లి వాటిని పరిష్కరించేందుకు శాయశక్తుల కృషి చేస్తానని రాజేందర్ రావ్ తెలిపారు. కరీంనగర్ ప్రజలకు సేవ చేసేందుకు నేనున్నా మీకోసం అనే నినాదంతో ముందుకెళ్తున్నానని పేర్కొన్నారు. రోడ్డు సమస్య పరిష్కారానికి ముందుకు రావడం పట్ల స్థానిక రైతులు ప్రజలు రాజేందర్రావుకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మూల రవీందర్ రెడ్డి,మూల ప్రభాకర్ రెడ్డి స్థానిక నాయకులు భూమయ్య, చంద్రారెడ్డి, మూల రాజిరెడ్డి కాంతల రమణారెడ్డి, గోపాలరావు, కొలగాని అనిల్, అనంతుల రమేష్ పాల్గొన్నారు.

# రాజన్న సిరిసిల్లలో రెడ్డి ప్రతిభా పురస్కారాల కార్యక్రమం ఘనంగా




**సిరిసిల్ల, ఎల్లారెడ్డిపేట ఆగస్టు 24 (ప్రజా జ్యోతి)**

రాజన్న సిరిసిల్ల జిల్లా రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శ్రీ కొత్వాల్ రాజా బహదూర్ వెంకట రామారెడ్డి ప్రతిభా పురస్కారాల కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షులు గుండారపు కృష్ణారెడ్డి మాట్లాడుతూ, పేద రెడ్డి పిల్లల విద్య, వసతి అభివృద్ధికి వెంకట రామారెడ్డి గారు చేసిన కృషిని స్మరించారు. ఆయన నెలకొల్పిన వసతి గృహాల నుండి సినారె, రావి నారాయణరెడ్డి, చెన్నారెడ్డి వంటి మహనీయులు, అనేకమంది సాయుధ పోరాట యోధులు వెలువడిన విషయాన్ని గుర్తుచేశారు. నిజాం కాలంలో కోత్వాల్‌గా పనిచేసిన వెంకటరామారెడ్డి గారు అసాంఘిక కార్యకలాపాలను అరికట్టి, రెడ్డిల ధైర్యసాహసాలను ప్రదర్శించిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. ఇంతటి మహనీయుడికి విగ్రహం లేని దృష్ట్యా, ఆయన విగ్రహాన్ని జిల్లా కలెక్టరేట్ చౌరస్తాలో ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఇటీవల ఒక వ్యక్తి రెడ్డిలపై అసభ్యకర వ్యాఖ్యలు చేసిన విషయంపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ, ఇలాంటి వ్యాఖ్యలు పునరావృతం చేస్తే ఊర్లలో తిరగనివ్వరని హెచ్చరించారు. మంచి మార్కులు సాధించిన టెన్త్, ఇంటర్ విద్యార్థులను అభినందిస్తూ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సిరిసిల్ల మార్కెట్ కమిటీ చైర్మన్ వేల్మల స్వరూప తిరుపతి రెడ్డి మాట్లాడుతూ, రెడ్డిలందరూ పార్టీలకతీతంగా ఐక్యంగా ఉండాలని పిలుపునిచ్చారు. విద్యార్థులు కృషితో ముందుకు సాగి మంచి భవిష్యత్తు సాధించాలని సూచించారు. ఈ సందర్భంగా సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి, జిల్లా కోర్ కమిటీ సభ్యులు పూర్మాని రామలింగారెడ్డి, బాణాపురం రంగారెడ్డి, న్యాలకొండ రాఘవరెడ్డి, పాతూరి మహేందర్ రెడ్డి, పొన్నాల బాల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి నల్ల నాగిరెడ్డి, ఉపాధ్యక్షులు ఎగుమామిడి కృష్ణారెడ్డి, మడుపు ప్రమోద్ రెడ్డి, మండల-గ్రామ రెడ్డి సంఘం నాయకులు, విద్యార్థుల తల్లిదండ్రులు, రెడ్డి బంధువులు పాల్గొన్నారు.

## కుటుంబ కలహాలతో

# యువకుడి ఆత్మహత్య

**రామగిరి, ఆగస్టు 24 (ప్రజాజ్యోతి) :**

పెద్దపల్లి జిల్లా కమాన్పూర్ మండలం ములకలపల్లిలో కుటుంబ కలహాలతో యువకుడు ఆత్మహత్యకు పాల్పడి మృతి చెందాడు. ఈ ఘటన పై మృతుని తండ్రి గాజుల వెంకటస్వామి (62) పోలీసులకు ఫిర్యాదు చేసిన వివరాల ప్రకారం వెంకటస్వామి చిన్న కుమారుడు గాజుల రవీందర్ (35) పదేళ్ల క్రితం ప్రేమ వివాహం చేసుకొని గోదావరిఖనిలో భార్యతో కలిసి జీవనం సాగించేవాడు. ఏడాది క్రితం తండ్రి ఇంటికి వచ్చి ములకలపల్లిలోనే ఉంటున్నాడు. గత ఆరు నెలలుగా భార్యాభర్తల మధ్య తరచూ గొడవలు జరుగుతున్నాయి. ఈ కుటుంబ కలహాలను మనసులో పెట్టుకుని రవీందర్ ఆదివారం ఇంట్లో మందు సేవించి ఆత్మహత్యకు పాల్పడ్డాడని పేర్కొన్నాడు. కమాన్పూర్ పోలీస్ ఎస్సై కొట్టే.ప్రసాద్ కేసు నమోదు చేసుకోని దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు

## గంభరాపేట నూతన ఎస్సైగా అనిల్ కుమార్

**గంభరావుపేట ఆగస్టు 24 (ప్రజా జ్యోతి)**




గంభరాపేట మండలం నూతన ఎస్సైగా అనిల్ కుమార్ ఆదివారం పదవి బాధ్యతలు స్వీకరించారు ఇంతకుముందు వేములవాడ టౌన్ ఎస్సైగా విధులు నిర్వర్తించారు అలాగే ప్రస్తుతం గంభీరావుపేట ఎస్సైగా ఉన్న రమాకాంత్ బోయిన్పల్లి ఎస్సైగా బదిలీ అయ్యారు ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ మండలంలో అందరికీ అందుబాటులో ఉంటూ స్టేషన్కు వచ్చే ఫిర్యాదులను తక్షణమే పరిష్కరిస్తూ ఉంటానని చెప్పాడు అలాగే శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా చూస్తానని తెలియజేశారు

## మద్యం మత్తులో క్రిమిసంహారక మందు తాగి యువకుడి ఆత్మహత్య

**కాల్వ శ్రీరాంపూర్ ప్రజా జ్యోతి ఆగస్టు 24**



కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని గంగారం గ్రామానికి చెందిన రేకుల నవీన్ 43 సంవత్సరాల యువకుడు ట్రాక్టర్ కూలి పని చేసి జీవించేవాడు మద్యానికి బానిస అయ్యాడు కుటుంబీకుడు తాగవద్దు అని చెప్పడంతో తీవ్ర మనస్థాపానికి గురై మద్యం సేవించి అదే మత్తులో క్రిమిసంహారక మందు శనివారం రోజున తాగారు అది గమనించిన కుటుంబీకులు చికిత్స నిమిత్తం శ్రీరాంపూర్ ఆసుపత్రికి తరలించారు మెరుగైన వైద్యం కోసం ఎంజీఎం తరలించారు చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి ఆదివారం రోజున మృతి చెందాడు మృతురారి తల్లి సరోజన పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు

## బోనమో పోచమ్మ

### కొలనురు గ్రామంలో పోచమ్మ బోనాలు



**కోనరావుపేట: ఆగస్టు 24. (ప్రజా జ్యోతి**

మండలంలోని కొలనూరు గ్రామంలో పోచమ్మ బోనాల పండుగను ఆదివారం ఘనంగా నిర్వహించారు గ్రామస్తులంతా ఐకమత్యంతో చందాలు పోగేసి ఇటీవల నూతనంగా పోచమ్మ ఆలయాన్ని నిర్మించి విగ్రహ ప్రతిష్ట చేశారు ఆదివారం ఊరంతా ఇంటింటికి బోనాలను తీసి అమ్మవారికి మొక్కులు చెల్లించి ప్రత్యేక పూజలు చేశారు మహిళలు ఒక్కపొద్దులతో బోనాలను వండి బైండ్ల వారి డప్పు చప్పుల్లతో ఊరేగింపుగా మహిళలు నెత్తిన బోనం ఎత్తుకొని పురవీధుల నుండి ఊరేగింపుగా పోచమ్మ ఆలయానికి వెళ్లి అమ్మవారికి సమర్పించి మోక్కులు మొక్కారు ఈ కార్యక్రమంలో గ్రామస్తులు నాయకులు తదితరులు పాల్గొన్నారు

# పొలాల అమావాస్య, దీపావళి

## బతుకమ్మ పండుగలకు సెలవు దినాలు ప్రకటించాలి

**సీఎం ఇచ్చిన మాట ప్రకారం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి**

**స్థానిక సంస్థల ఎన్నికల్లో జనాభ ధమాస ప్రకారం టికెట్స్ కేటాయించాలి**

**సమతా సైనిక్ దళ్ రాష్ట్ర నాయకులు మార్షల్ దుర్గం నగేష్**



**యైటింక్లైన్ కాలనీ/పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, (ప్రజా జ్యోతి) ఆగస్టు 24:**

ప్రతి సంవత్సరం నేతకాని కులస్తులు భక్తిశ్రద్ధలతో జరుపుకునే పొలాల అమావాస్య, సీతంపేట దీపావళి బతుకమ్మ పండుగలకు సెలవు దినాలు ప్రకటించి ప్రభుత్వమే నిర్వహించాలని సమతా సైనిక్ దళ్ రాష్ట్ర నాయకులు మార్షల్ దుర్గం నగేష్ కోరారు. ఆదివారం పొలాల అమావాస్య పండుగను పురస్కరించుకుని పెద్దపల్లి జిల్లా యైటింక్లైన్ కాలనీలో సమతా సైనిక దళ్ పెద్దపల్లి జిల్లా నాయకులు దుర్గం విశ్వనాధ్ ఆధ్వర్యంలో నిర్వహించిన పొలాల అమావాస్య వేడుకలకు దుర్గం నగేష్ హాజరై బసవన్నల ప్రతిమలకు మొక్కులు చెల్లించి పిల్లాపాపలు అందరూ బాగుండాలని వేడుకున్నారు. ఈ సందర్భంగా నేతకాని కులస్తులతో కలసి కోలాటాలతో నృత్యం చేశారు . అనంతరం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నేతకానిమహార్ కులస్తులు 15 లక్షలకు పైగా ఉన్నారని, 79 సంవత్సరాల స్వతంత్ర దేశంలో నేతకానిలు ఆర్థికంగా, రాజకీయంగా, సామాజికంగా ఎటువంటి అభివృద్ధికి నోచుకోలేదని తెలిపారు. అన్ని కులాలకు ప్రాతినిధ్యం ఇచ్చినట్లు నేతకానిమహార్ కులానికి కూడా రాష్ట్ర ప్రభుత్వం ప్రాతినిధ్యం ఇవ్వాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నేతకానిమహర్లను నామినేటెడ్ పదవుల్లో తీసుకోవాలన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో నేతకానిమహార్ కులస్తుల జనాభా నిష్పత్తి ప్రకారం సర్పంచ్ లు, ఎంపీటీసీ, జడ్పిటిసి టికెట్లు కేటాయించాలన్నారు. . అదేవిధంగా సీఎం రేవంత్ రెడ్డి ఎన్నికల ప్రచారంలో ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కోరారు.. ఈ కార్యక్రమంలో జర్నలిస్ట్ గూడూరు లవన్ కుమార్ అల్లూరి తులసి రావు, దుర్గం శంకర్, గంధం శంకర్, మీసాల ఐలయ్య, కొత్వాల్ రాజయ్య, జనగాం సమ్మయ్య , అల్లూరి సాంబయ్య , బండారి దామోదర్, దుర్గం కిషన్,దుర్గం మహేష్, కొత్వాల సదానందం, సెగ్గం శేఖర్ కామెర మనోహర్(జోష్) , కామెర అశోక్, బొంగూరి చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

# సిరిసిల్ల రోడ్లపై సైకిల్ పై తిరగండి కేటీఆర్

### అధ్వానంగా రోడ్లు ఉన్నాయి... భాజపా పట్టణ అధ్యక్షుడు దుమ్మాల శ్రీకాంత్ .

**..రాజన్న సిరిసిల్ల ఆగస్టు 24( ప్రజా జ్యోతి)**



గాలి లలిత శ్రీనివాస్,సిద్ధి దేవరాజ్ ఆధ్వర్యంలో సిరిసిల్ల పట్టణంల గణేష్ నగర్లో ఆదివారం భారతీయ జనతా పార్టీ జెండా ఆవిష్కరణ పండుగ ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి రాష్ట్ర, జిల్లా, పట్టణ నాయకులు, బూత్ అధ్యక్షులు, అన్ని మోర్చాల నాయకులు, పార్టీ కార్యకర్తలు మరియు అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు దుమాల శ్రీకాంత్ గారు మాట్లాడుతూ సిరిసిల్లలో రోడ్ల పరిస్థితి చాలా అధ్వానంగా ఉందన్నారు కేటీఆర్ కి నేను సవాల్ విసురుతున్నాను.అంటూ ఘాటు గా విమర్శించారు కె టీ ఆర్ మరియు మీ అనుచరులు మా బండి సంజయ్ పంపిణీ చేసిన సైకిళ్లను ఎక్కి ఒక రోజు సిరిసిల్లలో తిరిగి చూడండి. అప్పుడు మీకు నిజమైన పరిస్థితి తెలుస్తుంది అని అన్నారు.మీరు చేసిన అభివృద్ధి కి ఒక్కరోజు సైకిల్ పై తిరుగుతే వారం రోజులు లేవరని నొప్పుల గోలీలు వేసుకోకుండా నిద్రపోరని అన్నారు . ఇంత ఘోరంగా, అధ్వానంగా రోడ్లు ఉన్న కారణంగా, బాలింతలు కూడా ఇంటి నుండి హాస్పిటల్కు వెళ్తూ మధ్యలోనే ప్రసవించాల్సిన దుస్థితి ఏర్పడిందన్నారు అని, బిజెపి పార్టీ కార్యకర్తలకు ఉత్సాహం నింపుతూ, బీజేపీ మాత్రమే సిరిసిల్ల ప్రజల సమస్యలను బహిరంగపరుస్తుందని, ప్రజల కోసం పోరాడుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు ప్రజలు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజా జ్యోతి), ఆగస్టు 24:**

200-10 విద్యా సంవత్సరారనికి చెందిన పదవ తరగతి పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం ఆదివారం రామగిరి మండలం 8వ కాలనీలో జరిగింది. 15యేళ్ళ తర్వాత శాంతినికేతన్ పాఠశాలకు చెందిన విద్యార్థులంతా ఒకే చోట కలుసుకుని అప్పటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు . తమకు చదువు చెప్పిన ఉపాధ్యాయులకు ఆత్మీయ సత్కారం చేసి జ్ఞాపికలు అందజేశారు. అనంతరం ఆటపాటలతో సందడి చేశారు. ఈ కార్యక్రమంలో శాంతినికేతన్ పాఠశాల కరెస్పాండెంట్ శంకర్ ప్రసాదరెడ్డి, ఉపాధ్యాయులు గంగారెడ్డి, అంబటి కనకయ్య, జగన్, గుడాల శ్రీనివాస్, శ్రీనివాస్, మల్లేష్ పాల్గొన్నారు.

# సూర్య దేవాలయంలో ప్రత్యేక పల్లకి సేవ



**జగిత్యాల టౌన్, ఆగస్ట్ 24 ప్రజాజ్యోతి**

జగిత్యాల పట్టణంలో చింతకుంట సమీపంలో కొలువై ఉన్న శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయములో ప్రత్యేక పల్లకి సేవ ఆదివారం(భానువాసరే ) భాద్రపద మాసం శుక్ల పక్షం, పాడ్యమి పర్వదినం సందర్భంగా భక్తుల చే ఘనంగా నిర్వహించారు ఆలయ అర్చకులు సూర్య భగవానుని విశిష్టత గూర్చి వివరిస్తూ ఆదివారం %-% సూర్య భగవానుని ప్రత్యేక దినంఆదివారం హిందూ సాంప్రదాయంలో సూర్య భగవానుని (సూర్యుని)కి అంకితమైన పవిత్రమైన రోజు. ఈ రోజు సూర్యదేవుని ఆరాధించడం వల్లఆరోగ్యము,ఆయుష్మానుభవం, విజయం, ధనం, మరియు ప్రసిద్ధి లభిస్తాయని విశ్వాసం ఉంది. తదియపర్వదినం పురస్కరించుకొని శ్రీసూర్యధన్వంతరి దేవాలయములో శ్రీ సూర్య భగవానుకి, ప్రత్యేక పూజల అనంతరం ప్రత్యేక పల్లకి సేవ నిర్వహించడం జరిగినది అని తెలిపారు ఈ కార్యక్రమములో ఫౌండర్ ఛైర్మెన్ డాక్టర్ వడ్ల గట్ట రాజన్న, ఆర్గనైసింగ్ సెక్రటరీ వోడ్నాల శ్రీనివాస, మేనేజింగ్ ట్రస్ట్ గట్టు రాజెందర్, ధర్మకర్త భారతాల రాజసాగర్,చెన్నూరిశ్రీధర్,నాగేశ్వర్, సత్యనారాయణ,రాజేష్, కృష్ణవేణి, రాజు, సాయి కృష్ణ, సత్య నారాయణ,అర్చకులు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## వృద్దుల్లో మనోధైర్యం నింపేందుకు అవగాహన సదస్సులతో పాటు

# సీనియర్ సిటీజేన్స్ ముప్పై ఆరుగురికి సన్మానం

**జగిత్యాల,టౌన్, ఆగస్టు 24(ప్రజా జ్యోతి):**

వృద్ధుల్లో మనోధైర్యం నింపేందుకు ప్రత్యేక అవగాహన సదస్సులు జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్నట్లు తెలంగాణ అల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి హరి ఆశోక్ కుమార్ అన్నారు.ఆదివారం జిల్లా కేంద్రంలో సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో వృద్ధుల ఆత్మహత్యల నివారణ-పిల్లల బాధ్యత,ప్రభుత్వ చట్టాలు,వృద్ధుల సంరక్షణ చట్టం అనే అంశాలపై ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించి పలు అంశాలను వివరించారు.తమ పిల్లలతో ఇబ్బందులు పడుతున్న వృద్ధుల కేసుల పరిష్కారంలో కృషి చేస్తున్న 36 మంది సీనియర్ సిటీజేన్స్ సంఘ ప్రతినిధులను సన్మానించారు.అనంతరం హరి ఆశోక్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో వృద్ధులు ఎక్కడ ఆత్మహత్య చేసుకున్నా విచారణ జరపాలని పోలీసు అధికారులను కోరారు.వృద్ధుల ఆత్మహత్యలకు పాల్పడకుండా వారి పిల్లలు బాధ్యత వహించాలన్నారు. స్వంత ఇంటి లో నుంచి గెంటివేయడం,వృద్ధుల వసతి గృహాలు,అనాధ శరణాలయాల్లో నెట్టి వేయడం,ఆస్తులను బలవంతంగా పిల్లలు తమ పేరిట రాయించుకొని కూడా పోషించక పోవడంతో తీవ్ర మానసిక వేదనకు గురై ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని వాటి నివారణకు సీనియర్ సిటీజేన్స్ రాష్ట్ర అధ్యక్షుడు పి.నర్సింహారావు సూచనలతో జిల్లా,డివిజన్ కేంద్రాల్లో ప్రత్యేక అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.వృద్ధుల ఆత్మహత్యల నివారణకు జిల్లా,డివిజన్ ,మండల కేంద్రాల్లోని ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఒక మానసిక వైద్య నిపుణుడిని నియమించాలన్నారు. సీనియర్ సిటీజేన్స్ గుర్తింపు కార్డుల జారీని



సంక్షేమ శాఖ పునరుద్దరించాలని,వృద్ధుల కేసుల దరఖాస్తులని ఆన్ లైన్లో సమర్పించాలని ఇటీవల సంక్షేమ శాఖ జారీ చేసిన ఉత్తర్వులను రద్దు చేసి తెల్ల కాగితం పై దరఖాస్తులు గతం లో వలె అధికారులు స్వీకరించాలని తమ అసోసియేషన్ తరపున మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ను కోరారు.ఈ సదస్సులో సీనియర్ సిటీజేన్స్ జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం,కోశాధికారి వెల్ముల ప్రకాష్ రావు, కౌన్సిలింగ్ అధికారి పి.సి.హన్మంత్ రెడ్డి,ఉపాధ్యక్షుడు ఎం.డి.యాకూబ్, ఆర్గనైజింగ్ కార్యదర్శి కే.సత్యనారాయణ,సంయుక్త కార్యదర్శి దిండిగాల విఠల్ ,,కోరుట్ల డివిజన్ అధ్యక్షుడు పబ్బా శివానందం,కార్యదర్శి రాజ్ మోహన్,మెట్ పల్లి అధ్యక్షుడు వొజ్జల బుచ్చిరెడ్డి,జగిత్యాల డివిజన్ అధ్యక్షుడు బి.రాజేశ్వర్,, యువజన సంఘాల జేఏసి ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు ధోనూరి భూమా చారి , మహిళా సంఘాల నేతలు కస్తూరి శ్రీమంజరి,గంగం జలజ,కరుణ, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## అనుకోకుండా ఫేస్ బుక్ మిత్రులు కలయిక

**జగిత్యాల రూరల్, ఆగస్ట్24, ప్రజాజ్యోతి**

జగిత్యాల పట్టణంలో అనుకోకుండా మనం ఫేస్ బుక్ మిత్రులు కలయిక హైదరాబాద్ కి చెందిన వంశీకృష్ణ సంధ్యారాణి వారి కుటుంబ సభ్యులతో ధర్మపురి దర్శనానికి వెళుతున్న సమయంలో మార్గ మధ్యలో ఉన్న జగిత్యాల లో టీ త్రాగడం కొరకు ఆగిన సమయంలో జగిత్యాల మిత్రులు వేణు వీరిని చూసి గుర్తు పట్టి వారితో మాట్లాడరు అలాగే వేణు తన ఫేస్ బుక్ మిత్రులకు తెలుపగ వారు దేవేందర్ ,పావని, సురేష్, చింటూ కలిసి కొంత సమయం వీరితో గడిపారు ఇలా కలవడం చాలా ఆనందంగా ఉంది అని ప్రతిరోజు పోన్ లోనే చూస్తున్నాం కానీ ఇలా కలవడం ఆనందంగా ఉంది అని తెలిపారు



## బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు డాక్టర్ బోగ శ్రావణి జన్మదిన సందర్భంగా ప్రత్యేక పూజలు

**జగిత్యాల, టౌన్,ఆగస్టు 24 (ప్రజా జ్యోతి )**



జగిత్యాల నియోజకవర్గం లో భారతీయ జనతా పార్టీ బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు డాక్టర్ బోగ శ్రావణి జన్మదిన సందర్భంగా స్థానిక జగిత్యాల పట్టణంలోని శ్రీ వ ా ం ్ క ం డ ే య ్ ం దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం శివ గాయత్రి వృద్ధాశ్రమంలో పండ్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. పేదలకు ఎన్నో మంచి పనులు చేసి ప్రజలకు అండదండగా నిలిచినా భోగ శ్రావణి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని పూజలు చేసారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శి పాత రమేష్, దూరిశెట్టి మమత, కాశెట్టి తిరుపతి, బద్దెల గంగారాజం, డీటి వెంకటేష్,కుర్మా రమేష్, కవిత మధురిమ, వడ్లూరి హరీష్,ముని రాజు,రవి, హేమంత్ శీను రామ్ కుమార్ వంశీ రవీంద్ర చిన్ను రజినిస్ సాయి విష్ణు మరియు బోగ శ్రావణి అక్క యువజన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి ఫూట్ బాల్ పోటీలకు జ్యోతి హైస్కూల్ విద్యార్థులు



**జగిత్యాల టౌన్, ఆగస్ట్ 24, ప్రజాజ్యోతి**

జగిత్యాల పట్టణం లోనీ జ్యోతి హైస్కూల్ ఐఐటీ అకాడమీ కి చెందిన విద్యార్థులు 64 వ సుబ్రతో కప్ ఫుట్‌బాల్ టోర్నమెంట్ 2025 రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక అయ్యారు 2025 ఆగస్ట్ 22న జగిత్యాల వివేకానంద మినీ స్టేడియంలో జరిగిన జగిత్యాల జిల్లా ఫుట్‌బాల్ సెలెక్షన్లలో ప్రతిభ కనబరచి రంగారెడ్డి జిల్లా లోనీ ఇబ్రహీం పట్నం లో గల గురుకుల విద్యాపీఠం హై స్కూల్ లో 2025 ఆగస్ట్ 25,26 వ తేదీల్లో జరిగే సబ్ జూనియర్ బాయ్స్ (యూ-15) లో 15 మంది మరియు జూనియర్ బాయ్స్ (యూ-17) విభాగాలలో 15 మంది రాష్ట్ర స్థాయి సుబ్రతో కప్ ఫుట్‌బాల్ టోర్నమెంట్%-%కమ్%-%సెలెక్షన్స్‌లో ఎంపిక అయ్యారు.ఈ సందర్భం గా జ్యోతి హై స్కూల్ ఐ ఐ టి అకాడమీ డైరెక్టర్ బియ్యాలహరిచరణ్రావుమాట్లాడుతూ మా విద్యార్థులు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక కావడం మా పాఠశాలకు చాలా గర్వకారణం విద్యార్థులు చదువులోనే కాక క్రీడల్లోనూ ప్రతిభ కనబరచడం పాఠశాల ప్రత్యేకత అని అన్నారు రాబోయే రాష్ట్ర స్థాయి పోటీల్లో కూడా మా విద్యార్థులు ప్రతిభతో రాణిస్తారని నమ్ముతున్నాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్స్ బియ్యాల హరి చరణ్ రావు, శ్రీధర్ రావు, మౌనిక రావు, అజిత, ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరం

**జగిత్యాల టౌన్,ఆగస్టు 24,(ప్రజాజ్యోతి)**



జగిత్యాల పట్టణంలోని మైనారిటీ నూర్ బాషా సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం రోజున ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. భారతి హాస్పిటల్ డా. రాచకొండ శ్రీనివాస్ ఎంబిబిఎస్ డచ్ (పిల్లల వైద్య నిపుణులు) డా. ఆర్. జె ఎంబిబిఎస్. డీజీవో . (స్త్రీ వైద్య నిపుణులు) కళ్యాణి డెంటల్ హాస్పిటల్ డా. ఎన్. యండిఎస్ (దంత వైద్య నిపుణులు). శ్రీపావని హాస్పిటల్ డా. శ్రీకాంత్ రెడ్డి. (జెనరల్ ఫిజీషియన్) వారి సహకారం తో నూర్ మస్జీద్ ఆవరణలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించగా ఈ శిబిరం లో సుమారు 200 మంది పేషెంట్లని పరీక్షించి ఉచితంగా రక్త పరీక్షలు చేసి మందులు ఇచ్చారు. ఈ కార్యక్రమానికి సహకరించిన వైద్యులకు, సిబ్బందికి మైనారిటీ నూర్ బాషా సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎండీ అజీమ్ సంఘ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేసారు.

## బాలుడిని రక్షించిన జగిత్యాల పట్టణ పోలీసులు

**-బాలుడిని రక్షించిన ట్రాఫిక్ ఎస్ఐ మల్లేష్**

**-హాస్టల్లో ఉండనని బాధతో బస్ డిపో ఎదుట లారీ కింద పడి ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించిన బాలుడు**

**జగిత్యాల టౌన్, ఆగస్ట్24, ప్రజాజ్యోతి**



జగిత్యాల పట్టణంలో ఒక బాలుడు హాస్టల్లో ఉండనని బాధతో బస్ డిపో ఎదుట లారీ కింద పడి ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించిన బాలుడు ఈ విషయాన్ని పక్కనే ఉన్న స్నేహితులు గమనించి అక్కడే విధులు నిర్వర్తిస్తున్న ట్రాఫిక్ ఎస్ఐ మల్లేష్‌కు సమాచారం అందించారు. వెంటనే స్పందించిన ఎస్ఐ మల్లేష్ బాలుడి ప్రాణాన్ని రక్షించారు ఎందుకలా చేశావని బాలుణ్ణి అడిగితే ఈ సంవత్సరం వచ్చే వినాయక చవితి సమయంలో నేను ఇంట్లో ఉండాలని హాస్టల్లో ఉండలేనని ఏడుస్తూ చెప్పాడు ఆ విద్యార్థి. తరువాత బాలుడిని పట్టణ పోలీస్ స్టేషన్‌కు తరలించి బాలుని తండ్రిని పిలిపించి కౌన్సిలింగ్ చేసిన టౌన్ సీఐ కరుణాకర్ తక్షణమే స్పందించి బాలుడిని కాపాడిన టౌన్ ట్రాఫిక్ ఎస్ఐ మల్లేష్ ని పలువురు అభినదించారు.

## కోరుట్ల సీఐ సురేష్ బాబుకు సన్మానం

**కోరుట్ల ఆగస్ట్ 24 ప్రజాజ్యోతి ప్రతినిధి**



జగిత్యాల జిల్లా కోరుట్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ బి.సురేష్ బాబును ఆదివారం ఘనంగా సన్మానించారు. రెండు రోజుల క్రితం జగిత్యాల జిల్లా కేంద్రంలో జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశాన్ని ముగించుకొని కోరుట్లకు తిరిగి వస్తున్న సమయంలో రుద్రంగి మండల కేంద్రానికి చెందిన ఓ కుటుంబానికి రోడ్డు ప్రమాదం జరిగింది. సిఐ సురేష్ బాబు వెంటనే తన వాహనాన్ని ఆపి, ప్రమాదంలో గాయపడ్డ వారిని తన వాహనంలో ఎక్కించుకొని, కోరుట్ల ప్రభుత్వాసుపత్రికి తరలించి, వైద్య పరీక్షలు చేయించారు. మానవత్వాన్ని చాటిన సీఐ సురేష్ బాబును ఈ సందర్భంగా సన్మానించి, అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘ రాష్ట్ర నాయకులు బలిజ రాజారెడ్డి, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు ఇంద్రాల హరీష్, కాంగ్రెస్ నాయకులు బద్ది మురళి, అంబేద్కర్ సంఘ నాయకులు గురుమంతల సత్తయ్య, సామల వేణుగోపాల్, బలిజ సంతోష్ కుమార్, చిన్న రాజం తదితరులు ఉన్నారు.

# "కుటుంబ విలువల పతనం సమాజ భవిష్యత్తుకు ముప్పు"

**గొల్లపల్లి, ఆగస్టు 24, ప్రజా జ్యోతి**

మన భారతీయ సంస్కృతికి వెన్నెముకగా నిలిచిన కుటుంబ వ్యవస్థ నేడు దశలవారీగా కూలిపోతోంది. ఒకప్పుడు సంస్కృతి, సంప్రదాయం, నీతి, ఆప్యాయత, ప్రేమ, అనురాగాల నిలయంగా ఉన్న సంయుక్త కుటుంబం, క్రమంగా అణచివేత భావనలతో, వ్యక్తిగత స్వార్థంతో, ఆధునికత పేరిట వచ్చిన అన్యాచారాలతో దెబ్బతింటోంది. సంయుక్త కుటుంబాలు చిన్న కుటుంబాలుగా విడిపోయి, చిన్న కుటుంబాలు కూడా చివరకు వ్యక్తిగత జీవనానికి మలచబడుతున్నాయి. పూర్వం అన్నదమ్ములు ఒకచోట, పెద్దలు చిన్నలు కలిసి ఒక గూటిలో జీవించిన ఆ ఆత్మీయ దృశ్యం ఇప్పుడు చరిత్ర పుటల్లో మిగిలిపోతోంది. ఈ పరిణామానికి కారణాలు అనేకం. మొదటగా చెప్పుకోవలసినది ఆర్థిక స్వావలంబన. పూర్వం కుటుంబాధిపతి తీసుకునే నిర్ణయాలకే విలువ ఉండేది. కానీ ఆధునిక కాలంలో ప్రతి ఒక్కరు చదువుకుని ఉద్యోగాలు సంపాదించి ఆర్థికంగా స్వతంత్రులవుతుండటంతో పెద్దల మాటలకు ప్రాధాన్యం తగ్గిపోయింది. కుటుంబంలోని ప్రతి సభ్యుడు తన స్వతంత్రతను ఆరాధిస్తూనే, పరస్పర సహనం, గౌరవం, బాధ్యతలను మరిచిపోతున్నాడు. భార్యాభర్తల మధ్య చిన్న చిన్న విభేదాలు పెద్ద గొడవలకు దారి తీస్తూ విడాకులు పెరుగుతున్నాయి. సాంకేతికత కూడా కుటుంబ వ్యవస్థపై గట్టి ప్రభావం చూపింది. ఒకప్పుడు భోజనపుటల దగ్గర అందరూ కూర్చుని మాట్లాడుకునే సౌభ్రాతృత్వం ఉండేది. ఇప్పుడు ప్రతి ఒక్కరి చేతిలో ఫోన్, టాబ్లెట్, ల్యాప్‌టాప్ ఉండటంతో సంభాషణలు తగ్గిపోయాయి. పిల్లలు తల్లిదండ్రులకే పరాయివలె మారుతున్నారు. నేటి యువత స్వేచ్ఛ పేరుతో బంధాలను విస్మరిస్తూ, పెళ్లిళ్లకు దూరమవుతూ, "సింగిల్ లైఫ్" అనే కొత్త ధోరణికి అలవాటు పడుతున్నారు. ఇది భవిష్యత్తులో సమాజ నిర్మాణానికి తీవ్రమైన ప్రమాద సంకేతం. విలువలు కోల్పోవడమే ఈ క్షీణతకు మూలకారణం. ఒకప్పుడు కుటుంబం అంటే త్యాగం, పరస్పర సహకారం, అనుభూతి. ఇప్పుడు అది హక్కులు, డిమాండ్లు, కోరికలు అనే స్థాయికి పడిపోయింది. పూర్వం పెద్దల మాటలను మంత్రంలా పరిగణించేవారు, ఇప్పుడు వాళ్లను అవగాహన లేని వారిగా విస్మరిస్తున్నారు. "నేనే నేను" అనే స్వార్థ ధోరణి అన్నదమ్ముల మధ్య కూడా విభేదాలు పెంచుతోంది. ఇకపై కుటుంబ వ్యవస్థను నిలబెట్టడం అంటే కేవలం ఒక వ్యక్తిగత బాధ్యత కాకుండా సమాజ బాధ్యతగా భావించాలి. చిన్న పిల్లలలోనే కుటుంబ విలువలను నాటాలి. పెద్దలు తమ అనుభవాలతో యువతను దారితీసే ప్రయత్నం చేయాలి. సాంకేతికత మన జీవితంలో ఎంత ప్రాధాన్యం ఉన్నప్పటికీ, బంధాల ఉష్ణాన్ని కాపాడుకోవడమే మానవ జీవితానికి నిజమైన అర్థం. ఈ మార్పును గమనించకపోతే సమాజం విభజనలతో, ఒంటరితనంతో, అస్థిరతతో నిండిపోతుంది. కుటుంబ వ్యవస్థ కూలిపోవడం అనేది కేవలం ఒక సామాజిక సమస్య కాదు, అది మన జాతి భవిష్యత్తుకు ముప్పు. కనుక ప్రతి ఒక్కరూ కుటుంబ విలువలను కాపాడుకోవడం తమ కర్తవ్యంగా భావించాలి.
అనంతుల భూమయ్యసామాజిక కార్యకర్త, తత్వవేత్త, సామ్యవాది, రైతు,గొల్లపల్లి.

# తైక్వాండో ప్లేయర్స్‌కు కలర్ బెల్టులు, సర్టిఫికెట్ల ప్రధానం

**కోరుట్ల ఆగస్ట్ 24 ప్రజాజ్యోతి ప్రతినిధి**

కోరుట్ల పట్టణంలోని ఐలాపూర్ రోడ్డు పెద్దమ్మ టెంపుల్ వద్ద ఆదివారం రోజున మాస్టర్ తైక్వాండో క్లబ్ కోరుట్ల అకాడమీ ప్లేయర్స్ కు తైక్వాండో కలర్ బెల్ట్ అప్ గ్రేడింగ్ టెస్ట్ నిర్వహించారు. దాదాపు 40 మంది తైక్వాండో ప్లేయర్స్ టెస్టులో పాల్గొని మంచి ప్రతిభ కనబరిచి వారి వారి స్థాయిని బట్టి బెల్టులు, సర్టిఫికెట్లు సాధించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య ఎగ్జామినర్ గా తెలంగాణ రాష్ట్ర తైక్వాండో అసోసియేషన్ ట్రెజరర్, జగిత్యాల జిల్లా తైక్వాండో అసోసియేషన్ జనరల్ సెక్రటరీ మాస్టర్ గందె సంతోష్ కుమార్ విచ్చేసి ప్లేయర్స్ ను ఎగ్జామినేషన్ చేసి బెల్టులు సర్టిఫికెట్లను అందించారనీ మాస్టర్ తైక్వాండో క్లబ్ వ్యవస్థాపకులు, నేషనల్ కోచ్, నేషనల్ రిఫరీ, జగిత్యాల జిల్లా తైక్వాండో అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ మాస్టర్ నావనంది రమేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మాస్టర్లు జి.మణిదీప్, ఎస్.మహేష్ , పి అమిత్యా లు పాల్గొన్నారు.




# కోరుట్ల భారతీయ సంఘం ఆధ్వర్యంలో సన్మానం



**కోరుట్ల ఆగస్ట్ 24 ప్రజాజ్యోతి ప్రతినిధి**

కోరుట్ల భారతీయ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ప్రముఖులను ఘనంగా సన్మానించారు. వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియా తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శిగా నియమితులైన పట్టణానికి చెందిన ఆకుల మల్లికార్జున్ ను, జాతీయ ఖోఖో క్రీడా కారుడు వాసం నవీన్ క్రీడారంగంలో డాక్టరేట్ ను సాధించిన సందర్భంగా ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా భారతీయ సంఘ సభ్యులు మాట్లాడుతూ పట్టణానికి చెందిన వారు అన్ని రంగాల్లో ముందుండాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో ఆలయ ఉపాధ్యక్షులు సంకు అంబరీష్, లుక్క విరాజ్, ప్రధాన కార్యదర్శి ఎంబేరి సత్యనారాయణ, సహాయ కార్యదర్శి ఎంబేరి ఆనంద్, కోశాధికారి ఎక్కల్ దేవి గోపాల్, సహాయ కోశాధికారి నడిమట్ల రాజేశం, సాంస్కృతిక కార్యదర్శి పిట్ట మధు, సలహాదారులు ఎంబేరి అమర్ నాథ్, మామిడాల మహదేవ్, ఏంబేరి రంజిత్, పిట్ట వెంకటేష్, వాసం నవీన్, సిరిపురం ప్రతీప్, ఎంబేరి రవీందర్, నల్ల రాజు, ఏంబేరి ఆకాష్, తదితరులు పాల్గొన్నారు.